# కబురు

తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 112 | మంగళవారం ఏప్రిల్ 08 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5


## ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక

మిగతాది 8లో

**ఇదండీ..కబురు..**



ఇతర గ్రహాలపైనా టారిఫ్‌లు వేద్దామా.. మస్క్!!

## తెలంగాణలో ఏడుగురు కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం





హైదరాబాద్‌లోని శాసన మండలిలో ఏప్రిల్ 7న ఏడుగురు ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన నలుగురు ఎమ్మెల్సీలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సీపీఐ నుంచి ఎన్నికైన నెల్లికంటి సత్యం ప్రమాణం చేశారు. వీరితో పాటు పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, శ్రీపాల్ రెడ్డిలు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మరో రోజు ప్రమాణం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, లక్ష్మణ్ హాజరయ్యారు.

## టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

### - వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన



2లో..

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 07: మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు.



## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 07: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బిజెపి, బిఆర్‌ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 07: కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మెదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

02

## హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఎత్తివేత



2 లో

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 07: హెచ్‌సీయూవిద్యార్థులపై నమోదు చేసిన కేసులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హెచ్ సీయూ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులపై ఏ కేసులు అయితే నమోదయ్యాయో వాటిని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వంపై హెచ్ సీయూ విద్యార్థులు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. కంచ భూముల్ని అభివృద్ధి పేరుతో విక్రయిస్తే ఊరుకోబోమంటూ తెలంగాణ సర్కారును హెచ్చరించారు.

## రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే లక్ష్యం



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 07: తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. "ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయి.

మిగతాద్ది 2 లో





2 లో

## జీఆర్ఎంబీ సమావేశం..

### గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 07: గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) ఛైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని జలసౌధలో జీఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది. ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచిపెడుతోందని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు.

## కోడి కోయలేం.. తినలేం..!



- బర్డ్‌ఫ్లూ తర్వాత అమాంతం పెరిగిన ధర
- లభ్యత లేకపోవడమే కారణమంటున్న వ్యాపారులు
- కిలో చికెన్ ధర రూ.280 పైమాటే...

కబురు న్యూస్,ఖమ్మం,ఏప్రిల్ 07: కోడిని చూడగలం కానీ కోయలేము.. తినలేము అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయి. చికెన్ ధరలు అమాంతం పెరగడమే ఇందుకు కారణమవుతోంది. జనవరి నెలలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి ప్రచారంతో చికెన్ తినడానికి జనం విముఖత కనబరిచారు. ఆ సమయాన చికెన్ కేజీ ధర రూ.140 నుంచి రూ.160 పలకగా.. ఫిబ్రవరిలో కోళ్ల పరిశ్రమ నిర్వాహకులు మేళాలు నిర్వహిస్తే అక్కడకు పెద్దసంఖ్యలో జనం హాజరైనా కొనుగోలు మాత్రం ముందు రాలేదు.

మిగతాది 2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

## చెట్లు కూలుతున్న దృశ్యం



నగరం అప్పుడప్పుడే మేలుకుంటున్న వేళ డాబా మీదికి వెళ్ళి చూడండి: ఎప్పుడు మేలుకున్నాయో తెలియదు, ఎలా వచ్చాయో తెలియదు, చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్ల మీద, చిన్న చిన్న మొక్కల మీద, ఎక్కడబడితే అక్కడ చిన్నాపెద్దా పక్షులు, రంగురంగుల బుల్లి బుల్లి పిట్టలు! అవి నిర్విరామంగా కిచకిచల ధ్వనులు చేస్తూనే ఉంటాయి. అవి వాటితో అవి మాట్లాడుకోవడంబీ ఒకరి ఉల్లాసాన్ని ఒకరు పంచుకోవడంబీ కొమ్మమీంచి కొమ్మకు, ఆకుమీంచి ఆకుకు గెంతుతాయి,మందారపుష్పాల మెత్తని కేసరకాండాన్ని పట్టుకుని ఊగుతాయి.అది వాటి క్రీడావినోదం. అది కూడా కాసేపే! ఉషఃకాలపు పిల్లగాలులు చల్లచల్లగా వీస్తున్నప్పుడు, సూర్యుడు పూర్తిగా పొడుచుకు రానప్పుడు, పరిసరాలు వేడెక్కనప్పుడు, మరీముఖ్యంగా మానవ సంచారం మొదలవనప్పుడు! ఆ తర్వాత అవి అదృశ్యం! ఎక్కడికెడతాయో తెలియదు, రోజంతా ఎక్కడుంటాయో తెలియదు! వాటి గురించి ఎప్పుడైనా క్షణకాలం ఆలోచించి చూడండి, అప్పుడేమనిపిస్తుంది బహుశా, ఎప్పుడో వేల సంవత్సరాల క్రితం మానవ ధూర్తరాష్ట్రులతో ఆడిన జూదంలో ఓడిపోయి జనారణ్యంగా మారిన తమదైన అరణ్యంలోనే అజ్ఞాతవాసం చేస్తున్న పాండవుల అనంత సంతతి కాదుకదా అనిపిస్తుంది. అవి రోజూ పొద్దుటే కాసేపు తమ కొమ్మల మీద, తమ ఆకుల మధ్య ఇంద్రధనువుల్ని ఆవిష్కరిస్తూ కోలాహలంగా తిరుగుతూ ఉంటే ఆ చెట్లకెంత సంబరం! ఆ చెట్లూ, పిట్టలూ ప్రకృతి చరిత్ర పుటల్లోని తమ గురించిన అధ్యాయాలను మనిషి నిర్దాక్షిణ్యంగా చెరిపేసి పూర్తిగా సొంత అధ్యాయాలతో నింపేసుకున్న తర్వాత, కేవలం ప్రాచీన స్మృతులుగా మారిన తమ అనుబంధం గురించిన ఊసులు ఆ కాసేపూ నెమరేసుకుంటాయి కాబోలు! పక్షులతో పోల్చితే చెట్ల పరిస్థితి మరీ ఘోరం. అవి ఎగరనూ లేవు, ఆపైన వాటివి భారీకాయాలు కనుక అజ్ఞాతవాసయోగం కూడా వాటికి లేదు. తమ కొమ్మల మీద, తమ వేళ్ళ మీద మనిషి గొడ్డలి వేటు ఏ క్షణంలో పడుతుందో నన్న నిత్యభయగ్రస్త జీవితాన్ని నిలువు కాళ్ళమీద గడపక తప్పదు.చెట్లు కూలుతున్న దృశ్యం గురించి, రాక్షసుని వెన్నెముకపై ప్రతిష్ఠించిన నగరం గురించి, నగరంలో మనిషి కంటక శరీరుడిగా మారడం గురించి, సర్వత్రా వినిపించే కఠోర శబ్దాలు,ధ్వంసక్రీడ, దగ్ధక్రీడల గురించి, పూల చెట్లు విలపించడం గురించి, నిద్రలో నడుస్తున్న మనిషి నెత్తుటి మడుగును దాటలేదని చెప్పి అవి శపించడం గురించి%-% కవి అజంతా రాస్తాడు. అవును, నిజమే, నిద్రలో నడుస్తున్న మనిషి ప్రకృతిలోని సమస్త జీవజాలం మనుగడనూ నెత్తుటి మడుగు చేశాడు, తను సృష్టించిన ఆ మడుగును తను కూడా దాటలేని పరిస్థితిని తెచ్చుకుంటూనే ఉన్నాడు.

ఒకప్పుడంతా అడవేనన్న సంగతి మరచిపోయి, నగరమే నిత్యమూ, సత్యమనే భ్రమలో పడిపోయాడు. చెట్లను కూల్చడం, వాటిని ఆశ్రయించుకున్న జీవజాలానికి నిలువనీడ లేకుండా చేయడమే అభివృద్ధి అని నిర్వచించుకుంటున్నాడు. తను కూడా భాగమైన ప్రకృతికి దూరమై ఒంటరివాడై పోతున్నాడు. అంతా తన ప్రయోజకత్వం, తానే భువికధినాథుడినని విర్రవీగుతున్నాడు. తను నెత్తిన మోసే తన పౌరాణిక, ఇతిహాస వారసత్వం నుంచి కూడా మనిషి పాఠాలు నేర్చుకోవడం లేదు. ఎగిరే పర్వతాల గురించి, మానవరూపం ధరించి మాట్లాడే నదుల గురించి, మాట్లాడే పక్షులు, జంతువుల గురించి అవి చెబుతాయి. అది, నువ్వు కూడా ప్రకృతిలో భాగమే సుమా అని గుర్తుచేయడంబీ ప్రకృతిలో ఏ జీవీ ఎక్కువా కాదు, తక్కువా కాదు, అన్నింటికీ జీవించే హక్కు ఉందని చెప్పడం! అడవులకు, అక్కడి సమస్త పాణులకు రక్షణ కల్పించవలసిన అవసరం గురించి అర్థశాస్త్రం చెబుతుందిబీ అడవులూ, వాటిని ఆశ్రయించుకుని బతికే జీవులూ రాజ్యంలో భాగం కాని, స్వతంత్ర అస్తిత్వాలన్న సంగతిని ఆనాటి రాజుల వివేకం చెబుతుంది. ప్రాకృతికమైన పూర్తి అవగాహనతో పూర్వులు గీసిన ఈ లక్ష్మణ రేఖలన్నీ ఏమైపోయాయి అడవిపై విచక్షణా రహితమైన రాజ్యపు రాబందు రెక్క పరచిందెవరు! సమకాలీన శాస్త్రవిజ్ఞాన పాఠాలు కూడా మనిషి తలకెక్కడం లేదుబీ ఈ విశ్వమూ, భూమీ,అందులోని ప్రకృతీ తమవైన ప్రణాళికను, తమవైన కేలండర్‌ను అనుసరిస్తాయనీ, మనిషి ప్రణాళికలనూ, కేలండర్‌నూ అవి ఏ క్షణంలోనైనా కుప్పకూల్చగలవనే ఎరుక లేదు. వందల కోట్ల సంవత్సరాల భూమి చరిత్రలో ఎన్నో మంచుయుగాలు దొర్లాయి. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వత విస్ఫోటాలు జీవి మనుగడను ఎన్నో మలుపులు తిప్పాయి.ఎంతో చరిత్రను తిరగరాశాయి. జీవపరిణామం ఎన్నో మార్పులు చెందింది. మానవ పరిణామంలో ఇప్పుడు చూస్తున్నదే తుది అంకం కాదు, మరిన్ని అంకాలకు అవకాశముందని జన్యుశాస్త్రజ్ఞులు హెచ్చరిక. మరి జంతువులు సహా ఇతర జీవజాలం సంగతేమిటి మనిషిలోలానే వాటిలో కూడా ఏదైనా ఉత్పరివర్తన జరిగి అవి మనిషి స్థానాన్ని ఆక్రమిస్తే! అది ప్రస్తుతానికి విపరీత ఊహలా అనిపించవచ్చు, కానీ ప్రకృతి గర్భంలో ఏ రహస్యాలు దాగున్నాయో ఎవరికి తెలుసు కనుక మనిషి నేర్చుకోవలసింది వినమ్రత! ప్రకృతిపట్లా, అందులోని చరాచరాలన్నిటిపట్లా సమభావం, సమరసభావం!! పగబట్టి తిరగబడే ప్రకృతి ముందు తను పిపీలకమన్న ఆత్మజ్ఞానం!!

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి..

చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

మొదటి పేజీ తరువాయి

రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

## కోడి కోయలేం.. తినలేం..!

మొదటి పేజీ తరువాయి

**ఇక మార్చిలో రంజాన్ మాసం ప్రారంభమయ్యాక చికెన్ అమ్మకాలు కొద్దికొద్దిగా పెరగడం మొదలైంది. ఆ నెలంతా స్కిన్‌లెస్ చికెన్ కేజీ ధర రూ.220 నుంచి రూ.240 వరకు పలకగా.. ఈనెలలో మాత్రం రూ.280 నుంచి రూ.300వరకు పలుకుతుండడం గమనార్హం. దీంతో బర్డ్ ఫ్లూ భయం పోయినా ధర మాత్రం బెంబేలెత్తిస్తున్నట్లవుతోంది.**

### కొందరే పెంచడంతో...

బర్డ్‌ఫ్లూకు తోడు రకరకాల కారణాలతో జనవరి, ఫిబ్రవరి నెలల్లో చికెన్ ధరలు అమాంతం పడిపోయాయి. దీంతో అమ్మకాలు లేక పౌల్ట్రీ ఫారాల నిర్వాహకులు కోళ్లు పెంచేందుకు వెనుకడుగు వేశారు. ఫలితంగా కొన్ని హెచరిస్ కంపెనీల నిర్వాహకులు మాత్రమే కోళ్లు పెంచారు. ఇప్పుడు తినడానికి జనం ఆసక్తి చూపిస్తున్నా.. కోళ్ల లభ్యత లేకపోవడంతో ధర పెరుగుతోంది. లైవ్ కోడి కేజీ ధర రూ.150 నుంచి రూ.160 పడుతున్నందున తాము ధర పెంచి అమ్మకం తప్పడం లేదని సెంటర్ల నిర్వాహకులు చెబుతున్నారు.

### మటన్ రూ.వెయ్యి..

రెండు నెలల క్రితం బర్డ్ ఫ్లూ సోకుతుందనే ప్రచారంతో జనం చికెన్ తినకుండా మటన్, చేపల వైపు దృష్టి సారించారు. తద్వారా డిమాండ్ పెరగడంతో రూ.900వరకు ఉన్న మటన్ కేజీ ధర రూ.వెయ్యికి పెంచారు. అలాగే, తెల్ల చేపలు(లైవ్) కూడా కేజీ రూ.200 ధర పలికాయి. ఇప్పుడు చికెన్ ధర కూడా రూ.300 మార్క్‌కు చేరుతుండడంతో అది తినలేక.. మటన్ కొనలేక మాంసం ప్రియుల్లో ఆవేదన వ్యక్తవుతోంది. కాగా, కోళ్ల లభ్యత పెరిగాక మరో చికెన్ ధర తగ్గే అవకాశముందని సెంటర్ల నిర్వాహకుల ద్వారా తెలిసింది.

## రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం” అని శ్రీధర్‌బాబు వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## జీఆర్ఎంబీ సమావేశం.. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ

మొదటి పేజీ తరువాయి

బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు ఏపీ ప్రభుత్వం అందించాలని తెలంగాణ అధికారులు బోర్డును కోరారు.అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు పెదవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులపై సమావేశంలో చర్చించారు. రూ.15 కోట్లతో తక్షణ మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జీఆర్ఎంబీ కార్యదర్శి అజగేషన్ వ్యవహార శైలిని తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. రాష్ట్రాలను సంప్రదించకుండానే బోర్డు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా జీఆర్ఎంబీలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఏపీ, తెలంగాణకు చెందిన అధికారులను అజగేషన్ వేధిస్తున్నారని, మహిళా ఉద్యోగులను అసభ్యకర మాటలతో దూషిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే దానికి సంబంధించి అక్కడ ప్రభుత్వం చేపట్టబోతున్న చర్యలను కొన్ని రోజుల క్రితం అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే వారిపై కేసులు నమోదయ్యాయి. వీటిని తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంటున్నట్లు ఈరోజు(సోమవారం) స్పష్టం చేయడంతో విద్యార్థులకు ఊరట లభించింది.మంత్రుల కమిటీ సమావేశంలో నిర్ణయం HCU కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ సెక్రటేరియట్ లోసమావేశమైంది. ఈ భేటీలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ నటరాజన్ తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి యూనివర్శిటీస్ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు హాజరయ్యారు. ఈ మేరకు పలు విజ్ఞప్తులు చేశారు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు. ఇందులో విద్యార్థులపై కేసులతో పాటు యూనివర్శిటీ క్యాంపస్ నుంచి పోలీస్ బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిషేధాజ్ఞలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకుంది ప్రభుత్వం. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొంది.ఇదిలా ఉంచితే, కంచ భూముల వ్యహహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఇటీవల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో స్పందించిన సంగతి తెలిసిందే.. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ భూముల్లో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిలిపివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.చట్టాన్ని ఎలా మీ చేతుల్లోకి తీసుకుంటారంటూ ప్రశ్నించింది. కేవలం మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ధర్మాసనం.. ఇది చాలా తీవ్రమైన విషయమని, అంత అత్యవసరం ఏమొచ్చిందంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది.

# అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శికి సన్మానం

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,ఏప్రిల్ 07 :**
అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి,ఢిల్లీ బీజేపీ అధ్యక్షులు వీరేంద్ర సచ్ దేవాను ఆయన నివాసంలో ఆదివారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు,ఎథిక్స్ డిసిప్లేన్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడిన ఈగ సంజీవరెడ్డి తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అయిన పి.అరవింద్ కుమార్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈవెంట్ కమిటీ సభ్యుడిగా నియామకమైన సందర్భంగా సచిదేవాను కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి, ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు





వీరేంద్ర సచ్ దేవా మాట్లాడుతూ,నూతనంగా ఎన్నుకోబడిన ఈగ సంజీవరెడ్డిని మరియు పి. అరవింద్ కుమార్ ను అభినందించారు. క్రీడాకారులను, క్రీడాలను ప్రోత్సహించాలని, క్రీడాకారులకు కావాల్సిన వసతులు కల్పించాలని సూచించారని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమం లో అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి గుంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్







**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,ఏప్రిల్ 07:**
తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో నెలకొల్పిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం లాంచనంగా ప్రారంభించారు.చల్లని తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్,కార్యదర్శి శేఖర్,రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రాముల వారి పట్టాభిషేకం...











**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 07..**
శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాలోని మోస్రా మండల కేంద్రంలో గల శ్రీ రామ మందిరంలో సోమవారం శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఆలయ పండితులు శ్రీనివాస్ వేద మంత్రోత్సరణాల నడుమ ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉత్సవ మూర్తులకు పూల మాలలతో సుందరంగా అలంకరించి పట్టాభిషేకం చేశారు. భక్తులు పట్టాభిషేక మహోత్సవాన్ని ఆనందంగా తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టాభిషేకం తిలకించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, హనుమాన్ మాల దారులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బాన్సువాడలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన పోచారం, కాసుల

**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 07**
బాన్సువాడ పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త నాగులగామ వెంకన్న గుప్తా తన తండ్రి నాగులగామ గిర్మయ్య గుప్త జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి, చలివేంద్ర కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణిస్తూ 26 సంవత్సరాలుగా ప్రజలకు వేసవిలో చల్లటి నీరుతోపాటు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, పేద ప్రజల కడుపు నింపుతున్న వ్యాపారవేత్త





వెంకన్న గుప్తను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వ్యాపారవేత్త నాగుల రామ వెంకన్న గుప్తా, నిఖిల్ గుప్తా, నాయకులు ఎజాస్, నర్సుగొండ, సాయగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ షెట్కర్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు.



**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 07**
జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ ను సోమవారం ఆయన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాసరెడ్డి, ఎస్టి జిల్లా కోఆర్డినేటర్ అంబర్ సింగ్, నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 70 ఫిర్యాదులు

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,ఏప్రిల్ 07 :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ,అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా







ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి... మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంత్రి అంజవ్వ గణేష్

**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 07**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంత్రి అంజవ్వ గణేష్ అన్నారు. సోమవారం బాన్సువాడ మండలంలోని పులికుచ్చ తండాలో ఐకెపి ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన వారి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ కల్పించిందని, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం పద్మ, సొసైటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, ధూప్య నాయక్, సాయిలు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో చేరిన మైనార్టీ యువకుడు




**కబురు న్యూస్ నస్రుల్లాబాద్ ఏప్రిల్ 7**
నస్రుల్లాబాద్ మండలంలోని బసవేపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ యువకులు సమీర్ సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు సున్నం సాయిలు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకుడు సమీర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలకు ఆకర్షిస్తున్నాయి బిజెపి పార్టీలో చేరడం జరిగిందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల రాములు, గంగాధర్ గుప్తా, కందీ పెద్ద మల్లేష్, గోపి పవన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర...

**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 07..**
బోధన్ పట్టణంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలోని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ



అధ్యక్షులు పాషా, సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి లు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పిలుపు మేరకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాల గురించి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనం పల్లి ఎల్లం, అంకు దాము, హరికాంత్ చారి, తలారీ నవీన్, ఖలీం, సంతోష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊట్పల్లి గ్రామంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్...




**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 07..**
బోధన్ మండలంలో జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఊట్పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, సంజీవ్ రెడ్డి, రవి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు టప్పా సాయిలు, అశోక్ రెడ్డీ, బల్లేపు నర్సయ్య, జమీల్, సుమన్, బోయి తిరుమలేశ్, బి.వెంకటేష్,జి. సాయిలు, చంద్రయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్తీగా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలి

**– మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం...**



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 08 :** మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారు. హెల్తీ గా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచుకుంటున్నాం. ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర వీటన్నింటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నాం. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' (ఏప్రిల్ 7) సందర్భంగా మన జీవన శైలిలో మార్పులు? వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో తెలుసుకుందాం. తెల్లవారుజామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం. అంతే కాకుండా సహజసిద్ధంగా పండే కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలను తినడం. ఆరుబయట గాలిని పీలుస్తుండటం, స్వచ్ఛమైన నీటిని తాగుతూ ప్రశాంతంగా బతకడం. ఇది ఒకప్పటి జీవన శైలి. కానీ ఇప్పుడలా కాదు, కూర్చున్న చోటే అన్ని పనులు అవుతున్నాయి. సహజ సిద్ధమైన ఆహారాలు, సంప్రదాయక వంటలు పూర్తిగా కనుమరుగు అయిపోయాయి. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, బేకరీ ఐటమ్స్కు నేటి సమాజం బాగా అలవాటు పడిపోతుంది. అంతే కాదు సమయానికి తినడం దాదాపు మర్చిపోయామనే చెప్పొచ్చు. వేళా పాళా అనేది లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తినేస్తున్నాం. గాడి తప్పిన మన జీవినశైలి, అదుపు తప్పిన ఆహారపు అలవాట్ల మరియు వత్తిడి కారణంగా దయాబెటీస్,హై బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం వంటి అనేక జబ్బుల బారిన పడుతున్నాం. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారు. హెల్తీ గా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచుకుంటున్నాం. ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర వీటన్నింటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నాం. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా మన జీవన శైలిలో మార్పులు? వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. తెల్లవారుజామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం. అంతే కాకుండా సహజసిద్ధంగా పండే కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలను తినడం. ఆరుబయట గాలిని పీలుస్తుండటం, స్వచ్ఛమైన నీటిని తాగుతూ ప్రశాంతంగా బతకడం. ఇది ఒకప్పటి జీవన శైలి. కానీ ఇప్పుడలా కాదు, కూర్చున్న చోటే అన్ని పనులు అవుతున్నాయి. సహజ సిద్ధమైన ఆహారాలు, సంప్రదాయక వంటలు పూర్తిగా కనుమరుగు అయిపోయాయి. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, బేకరీ ఐటమ్స్కు నేటి సమాజం బాగా అలవాటు పడిపోతుంది. అంతే కాదు సమయానికి తినడం దాదాపు మర్చిపోయామనే చెప్పొచ్చు. వేళా పాళా అనేది లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తినేస్తున్నాం మరియు %గూజ%, సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ల వాడకం ఒక్క క్లిక్‌తో సుఖంగా ఉండటానికి దారితీస్తుంది. కానీ నిశ్చల జీవితం, వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట, ఒత్తిడి మరియు ఆందోళన రూపంలో మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. రవాణా కోసం వాహనాలను మాత్రమే ఉపయోగించడం మరియు శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం గుండె జబ్బులు మరియు మెదడు స్ట్రోక్‌లకు దారితీస్తోంది. ఇప్పుడు చాలా మంది ఇంటర్నెట్ నుండి సూచనలు తీసుకోవడం అనేది ట్రెండింగ్‌లో ఉంది దీని వల్ల స్వయంగా డాక్టర్స్ ని సంప్రదించకుండా వారే మెడిసిన్స్ వాడటం ప్రమాదకరంగా మారే విషయం, తరువాతి దశలో ప్రాణాంతకం కావచ్చు. కొన్ని ప్రదేశాలలో క్వాక్ కల్చర్ కొన్ని సందర్భాలలో మరింత హానికరం. గాడి తప్పిన మన జీవినశైలి, అదుపు తప్పిన ఆహారపు అలవాట్ల మరియు వత్తిడి కారణంగా దయాబెటీస్,హై బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం వంటి అనేక జబ్బుల బారిన పడుతున్నాం. మరియు %గూజ%, సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ల వాడకం ఒక్క క్లిక్‌తో సుఖంగా ఉండటానికి దారితీస్తుంది. కానీ నిశ్చల జీవితం, వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట, ఒత్తిడి మరియు ఆందోళన రూపంలో మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అజయ్ పాటిల్, డాక్టర్ దత్తు రాజు, డాక్టర్ యజ్ఞా అసిస్టెంట్ మెడికల్ సూపర్ ఇండెంట్, సెంటర్ హెడ్ స్వామి మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన సద్వినియోగం చేసుకోవాలి

**– రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ**



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 07:** ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ అన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్బిఐ లైఫ్ భీమా సంస్థ జారీ చేసిన రూ.2 లక్షల చెక్కును రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఈ బీమా పథకాలలో పారిశుద్ధ్య కార్మికులు, ఆర్పిలు ప్రతి ఒక్కరూచేరాలని అన్నారు. దురదృష్టవశాత్తు వ్యక్తి దూరమయినప్పటికీ బీమా సొమ్ము ఆదుకుంటుందని అన్నారు. మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరించారు. ఏడాదికి రూ 436 చెల్లిస్తే రూ.2 లక్షల భీమాతో పాటు మరో రూ.20 అదనంగా చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సిబ్బంది వసుధ, శంకర్, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మంథని లింగయ్య, రాయమల్లు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందనలో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు మెప్మా ఆర్పిలతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించిన%శీ%దున ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, మెప్మా టిఎంసి మౌనిక, సిఓలు, ఆర్పిలు పాల్గొన్నారు.

# గెలిచిన ఎమ్మెల్సీలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి



**– బీజేపీ ఎమ్మెల్సీలను సన్మానించిన జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి...**



**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,ఏప్రిల్ 07 :** ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి సారి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి రావడం సందర్భంగా ఎమ్మెల్సీలు చిన్నమలై అంజి రెడ్డి,మల్క కొమురయ్యను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ ఈ విజయం బీజేపీ కార్యకర్తల కృషి ఫలితం అని గురుతూ చేశారు. గెలిచిన ఎమ్మెల్సీలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యతను గుర్తుంచుకొని,పార్టీ సిద్ధాంతాలకు నిబద్ధంగా సేవ చేయాలన్నారు. రాష్ట్రంలో బీజేపీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలన్నారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా మనందరం ముందుకు సాగాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ,ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ పాల్గొని ఎమ్మెల్సీలను అభినందించారు.

# పేదవారి కడుపునింపేలా కాంగ్రెస్ పాలన..ప్రణవ్..

**– రేషన్ కార్డు లబ్దిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన ప్రణవ్.**



**కబురు న్యూస్, హుజురాబాద్ ఏప్రిల్ 7** రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇందిరానగర్ లోని రేషన్ కార్డు లబ్ధిదారుడు పోతుల శ్రీవాణి-శ్రీనివాస్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి ప్రణవ్ వెళ్ళారు. ప్రణవ్ రాకతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా తమ ఇంటికి ఎ రాజకీయ నాయకుడు రాలేదని స్వయంగా ప్రణవ్ మా ఇంటికి రావడం ద్వారా నిజమైన పండుగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు. రేషన్ కార్డులో వచ్చిన సన్న బియ్యాన్ని లబ్దిదారులు వంట చేసి ప్రణవ్ కు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని,ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని,ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్దిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని,పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95% మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని,దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం,గృహ జ్యోతి,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,500 కే సిలెండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు. ఇలాంటి మంచి పథకాలు కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు.

**మేము తినే అన్నమే సారు తిన్నారు... లబ్ధిదారులు శ్రీవాణి.**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యాన్ని పేదలకు పంచడం ఆనందంగా ఉందని లబ్దిదారురాలు శ్రీవాణి అన్నారు. ఆహ్వానం మేరకు ప్రణవ్ మా ఇంటికి రావడం సంతోషాన్ని కలిగించిందని,మేము తినే అన్నమే ప్రణవ్ కు స్వయంగా వడ్డించామని అన్నారు. గతంలో రేషన్ షాపులో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉందని ఇప్పుడు రేవంత్ సర్కార్ లో సన్నబియ్యంతో కడుపు నింపుతున్నారని ఆన్నారు.

# జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో భాగంగా 17. 18. 19 .20 వార్డులలో పాదయాత్ర



**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 7** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏఐసీసీ మరియు టీపీసీసీ అధ్యక్షుల పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో భాగంగా 17. 18. 19 .20 వార్డులలో పాదయాత్ర చేయడం జరిగినది జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ దేవస్థాన చైర్మన్ దేశిని కోటి మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య బొంగుని వీరయ్య గౌడ్ దేశిని సదానందం దిద్ది రాము రావికంటి రాజు శ్రీహరి పిట్టల రమేష్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ వార్డు అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర అనుబంధ సంఘాలు పాల్గొన్నాయి

# ఘనంగా నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 08 :** నిజామాబాద్ నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం శివాజీ,ప్రిన్సిపాల్ జ్యోష్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఏజీఎం శివాజీ మాట్లాడుతూ,విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇప్పటినుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు,వారి తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని,రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నారాయణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డిలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ అజీమా,కల్పనా,విపిలు తిరుమల, అక్షిత,ఏడి అరుణ్ కుమార్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రేణుక అలియాస్ 'మిడ్కో'

కొంతమంది చనిపోయినా వారిని చూసి మురిసిపోయే సందర్భాలు చాలా అరుదు. మనల్ని బతికించే ఏదో ఒక ఆశ వాళ్ళు వదిలి వెళ్ళినప్పుడే అది సాధ్యమౌతుంది. అటువంటి అచంచలమైన విశ్వాసాన్ని కామ్రేడ్ రేణుక ఇప్పుడు రాష్ట్రంలోని వందలాది మందికి కలిగించింది. అందుకే ఆమెను ఎన్‌కౌంటర్ పేరిట పోలీసులు హత్యచేశారని తెలియగానే ఒకరకమైన ఉలికిపాటు, ఆందోళన, అదే సమయంలో ఆమె అమరత్వాన్ని కీర్తిస్తూ ఎక్కడికక్కడ స్పందనలు వెల్లువెత్తాయి.

అలా స్పందించిన వాళ్లలో ఎక్కువ మందికి ఆమె ప్రత్యక్షంగా పరిచయం కూడా వుండకపోవచ్చు. కొందిరికి ఆమె చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వుంటే, మరికొందరికి అమె రచనలు పరిచయం వుండొచ్చు. అతి కొద్దిమందికే తప్ప రేణుక మిడ్కోగా మారిన పరిణామం తెలియకపోవచ్చు. కానీ అందరిలో ఆమెలేని లోటును ఒకేలా కలిగించే అరుద్కెన జ్ఞాపకం ఆమె.

**బహుశా ఆ జ్ఞాపకమే ఆమె మరణాంతరం అంతమందిని దగ్గరకు చేర్చింది.**

ఆమె దహనసంస్కారాలకు వచ్చిన జనాలతో కడివెండి నిండిపోయినప్పుడు ఆ జనాలను చూసి అప్పటికప్పుడు నా ఫేస్‌బుక్ వాలుపై రాస్తూపోయాను దారిపొడవునా జనం / ఇళ్ల ముందూ జనం / అరుగు మీద జనం / మూల మలుపున జనం / మేడమీద జనం బ్రిడ్జీ మీద జనం / ఎటుచూసినా జనమే / ఇది కదా బతుక్కి అర్థం / ఇది కదా అమరత్వం అని. నిజానికి ఇలాంటి అమరత్వం అందరికీ సాధ్యమయ్యేది కాదు. కొందరే ఆ అమరత్వాన్ని ముద్దాడుతారు. ఆ అమరత్వాన్ని ముద్దాడుతూ కూడా అనే ప్రశ్నల్ని, సవాళ్లను ఎక్కుపెడుతూ, మరి మీ సంగతేంటీ అంటూ నిలదీస్తారు. కామ్రేడ్ రేణుక అదే పని చేసింది. నిస్తేజంగా పడున్న ఆమె దేహం ఏమీ చేయలేదు అని రాజ్యం అనుకోవచ్చు




ఇవాళ. కానీ ఆ నిస్తేజమైన దేహం ఎంతమందికి దారిచూపించిందో ఎవరికి తెలుసూ..!? ఒకనాడు మౌనంగా కనిపించే రేణుకలో కూడా ఆ ఆనవాళు కనిపించి వుండకపోవచ్చు. కామ్రేడ్ రేణుక మరణం తర్వాత అమెను కడసారి చూడటానికి వచ్చిన జనాలతో కడివెండి ఎరుపెక్కినప్పుడు ఆ గుంపులోంచి ఒక పెద్దావిడ అంది "అమ్మాయిని చూస్తే ఎప్పుడు అలా అనిపించేది కాదు. ఎంతో సౌమ్యంగా, చాలా ముచ్చటగా, పెద్ద జడతో ఎప్పుడూ నవ్వుతూ కనిపించే రేణమ్మ దళంలోకి వెళుతుందని కానీ, ఇలా తిరిగొస్తుందని కానీ ఎవ్వరం అనుకోలేదు బిడ్డ" అని. బహుశా ఇదే అభిప్రాయం కనిపెంచిన తల్లిదండ్రులకు, కలిసి చదువుకున్న స్నేహితులకు, తొడబుట్టిన వాళ్లకు కలిగివుండొచ్చు. కానీ వాస్తవ పరిస్థితి అది కాదు కదా? రేణుక మరణ వార్త తెలిననప్పటి నుండి "నా కొడుకు దళంలోకి వెళతా.." అంటున్నాడని ఓ తండ్రి ఆందోళనతో చెబుతున్నాడంటే ఆమె అమరత్వం ఎన్ని ప్రశ్నలను ముందుంచవచ్చు. దొడ్డి కొమురయ్యను హత్యచేస్తే ఆగుతుందనుకున్న విప్లవం రేణుకక్క మరణం కూడా ఆపలేకపోతుందంటే ఈ వ్యవస్థ నిర్మాణంలోనే రేణుకలాంటి వాళ్లు పురుడుపోసుకునే అసమానత్వం వుందనే కదా అర్థం. దాన్ని రూపుమాపకుండా వ్యక్తులను హతమారుస్తూపోతూ వుంటే సమస్య జఠిలమవ్వడం తప్ప ఎప్పటికీ సమాధానం దొరకదు. నిజానికి రేణుక నాకు ఎలా పరిచయం అంటే ఏం చెప్పాలి? మిడ్కో తెలుసు గానీ ఊరందరికి తెలిసిన రేణుక నాకు తెలియదనే చెప్పాలి..! 'మిడ్కో'. గమ్మత్తుగా అనిపించే ఈ పేరును నేను మొదటి సారి విన్నది 2012లోనే 2012లో ఉస్మానియా యూనివర్సిటీలో మేమంతా బీఫ్ ఫెస్టివల్ నిర్వహించినప్పుడు ఓవిధమైన ఘర్షణ వాతావరణం నెలకొంది. బీజేపీ గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒకవైపు, మతోన్మాద ఏబీవీపీ మరో వైపు ఓయూ విద్యార్థులపై కన్నెర్ర చేస్తూ అడ్డుకుంటామని తమ శ్రేణులతో కలిసి కార్యచరణను ప్రకటించినప్పుడు, అప్పటిదాక ప్రోగ్రెసివ్ శక్తులనుకుంటున్న యూనివర్సిటీ ప్రొఫెసర్ల నుండి మాకు ఎటువంటి మద్దతు లభించకపోగా తీవ్ర వ్యతిరేక వ్యక్తం అయింది. కొంతమంది దళిత ప్రొఫెసర్ల నుండి 'బి వేర్ ఆఫ్ బీఫ్ పాలిటిక్స్', 'తెలంగాణ ఉద్యమాన్ని పక్కదారి పట్టించడానికే వామపక్ష, విప్లవ విద్యార్థి సంఘాల విద్యార్థులు ఈ బీఫ్ ఫెస్టివల్ ను ముందుకు తీసుకొచ్చారు' అని ఆరోపణలుచేస్తున్నప్పుడు మాకు మద్దతుగా నిలిచింది కామ్రేడ్ మిడ్కోనే..! నాగరిక సమాజం అని చెప్పుకునే దగ్గర, ఎదుటివ్యక్తి ఆహారపు అలవాట్లను అవమానిస్తూ, తింటే నీచంగా చూస్తున్న దగ్గర, అకారణంగా ప్రాణాలు తీస్తున్న నేపథ్యంలో, విప్లవోద్యమం అట్టడుగు కులాల ఆహారపు అలవాట్లను సొంతం చేసుకొని, ఎలా సంరక్షిస్తుందో మాతో పంచుకుంది మిడ్కో...! బీఫ్ తినడం పట్ల ఉన్న అనుకూలత పంది మాంసం పట్ల లేని కొన్ని మత సమూహాల విషయంలో కూడా విప్లవోద్యమం ఎలా వ్యవహరించిందో సుదీర్ఘ వ్యాసంలో వివరించింది మిడ్కో. సంఖ్య పరంగా ముస్లిం సామాజిక నేపథ్యం నుండి విప్లవోద్యమం లోకి వెళ్ళిన వాళ్ళు తక్కువే అయినప్పటికీ పంది మాంసాన్ని తినడాన్ని అలవాటు చేసుకున్నట్లు వివరిస్తుంది. పైగా అట్టడుగు కులాల ఆహారాన్ని ఎవరైనా తినకపోవడం అంటే చైతన్యంలో ఒకడుగు వెనకబడినట్లే అనే 'కొత్త ఎరుక'ను కలిగించింది మిడ్కో. 'ఈకాలంలో కూడా బీఫ్ తింటారా...ఇంత చదువులు చదువుకొని ఇంకా తిండి గోలేనా' అని మేధావులనబడే యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఎద్దేవ చేస్తున్నపుడు అట్టడుగు కులాల ఆహారాన్ని అలవాటు చేసుకోవడం అంటే, ఆ అట్టడుగు కులాలతో కలిసిపోవడంగా, డి క్లాసిఫై అవ్వడంగా, ఆహారపు అలవాట్లను గౌరవించడం అని ప్రస్తావించింది మిడ్కో. అప్పటిదాక మిడ్కో అంటే ఎవరో తెలియని నాలాంటి వాళ్లకు తన విప్లవోద్యమ ఆచరణ ద్వారా విషయాలను అర్థం చేస్తున్నప్పుడు తనెవరో మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని కలిగించింది. మూడు దశాబ్దాల క్రితం మాలాగే ఓ యూనివర్సిటీ విద్యార్థిగా ఉన్న ఆమె, పుట్టిన ఊరు, పెరిగిన వాతావరణం, చుట్టూ ఉన్న సమాజం తననో విప్లవ మహిళగా తీర్చిదిద్దితే, ప్రత్యామ్నాయ రాజకీయాల ద్వారా తప్ప ఈ సమాజ మార్పు సాధ్యం కాదని భావించిన ఆమె విప్లవోద్యమమే తన గమ్య స్థానంగా భావించి 'మిడ్కో' గా పరిణామం చెందిందని అర్థమైంది. ఆ పరిచయమే ఆమె రచనల్ని వెతికి పట్టుకునేలా చేసింది. మూడున్నర దశాబ్దాల తన రచనా జీవితంలో రచయితగా నాలుగు పదులు మించని కథలు రాసినప్పటికీ ఒక్కో కథ చదువుతున్నప్పుడు అందులోని వాక్యాలు చేర్నకోలలా తగులుతాయి. ఆమె కన్నా గొప్ప సైద్ధాంతిక పరిజ్ఞానం కలిగిన వాళ్లు, సాహసోపేతంగా పనిచేసిన వాళ్ళు విప్లవోద్యమంలో ఎందరో వుండొచ్చు. కానీ తను చదివిన, తన అనుభవంలోకి వచ్చిన ప్రతి విషయాన్నీ నేరుగా హృదయంలోకి తీసుకుని వ్యక్తికరించే మనస్తత్వం ఆమెది. అందుకే ఆమె రచనల్లో ఆ సూటిదనం కనిపిస్తుంది. 'సంకెల' కథలో ఓ చోట అంటుంది మిడ్కో " సినిమాలలో ఆడవాళ్ళను ఇంత నీచంగా చూడటానికి అలవాటు పడిన మగవాళ్ళు నిజ జీవితంలో మాత్రం వాళ్లను ఎలా గౌరవిస్తారు.." అని. పదేళ్ళ క్రితం చదివాను ఆ కథను. కానీ 3 ఎప్పుడూ ఏ సినిమా చూస్తున్నా అందులో అసభ్యకరమైన ఏ సన్నివేశం కనిపించినా మిడ్కో రాసిన ఆ కథ గుర్తుకు వచ్చి చురకంటించినట్లు అనిపిస్తుంది. 'ప్రవాహం' కథలో భర్తను/సహచరుడిని అనుసరిస్తూ ఉద్యమంలోకి వెళ్లిన స్త్రీ, తన సహచరుడు లొంగిపోయి ఆమెను తనవెంట రమ్మంటూ "అప్పుడు నన్ను ఇష్టపడ్డావు, నేను చెబితే విన్నావు. ఇప్పుడు వినవేంటి" అంటే, "నీకు పార్టీ ఇచ్చిన చైతన్యమే లేకుంటే మంచి భర్తగా వుండేవాడిని కాదు. నేను నిన్ను ఇష్టపడేదాన్నే కాదు. నిన్నింత మంచిగా తయారు చేసింది పార్టీ అని అర్థమయిన తర్వాత పార్టీని ఇంకా ఎక్కువ ఇష్టపడ్డాను, అందుకే వదిలి రాలేను.." అని నిక్కచ్చిగా చెబుతుంది మిడ్కో. ఇలా ఒక్కటేమిటి తను రాసిన ప్రతి కథలో స్త్రీ వ్యక్తిత్వాన్ని ఉన్నతీకరించే ప్రయత్నాన్ని ఎత్తిపడుతుంది మిడ్కో. "లల్లీ (లలిత) ఉద్యమంలోకి పోయి కొన్నేళ్ల తర్వాత తనుకూడా తిరిగోస్తదా? రాదు! తను చాలా గట్టిగా నిలబడుతది. ఎందుకంటే తను ఉద్యమావసరాన్ని తన జీవితసారంలోంచి గుర్తించింది..." అని 'మెట్లమీద' కథలో లలిత గురించి చెబుతుంది మిడ్కో. నిజానికి ఆ కథలోనీ లలితలో మిడ్కోనీ చూడవచ్చు మనం..లలితలా మిడ్కో కూడా చివరికంటా వెనుతిరిగి చూడలేదు. అందుకే సంపూర్ణ విప్లవ జీవితాన్ని జీవించిన ఆమెను చూడటానికి, స్మరించుకోవడానికి తండోప తండాలుగా జనం కడివెండికి తరలి వచ్చారు.

ఇవాళ మిడ్కోను స్మరించుకోవడమంటే విప్లవ నిబద్ధతను, విప్లవ ఆచరణను స్మరించుకోవడమే. విప్లవ రాజకీయాలతో పనిచేసిన అందరూ విప్లవకారులు కాలేరు. విప్లవ ఆచరణలో తమను తాము పూర్తిగా లీనం చేసుకున్న వారు మాత్రమే నిజమైన విప్లవ కారులు కాగలరు. కామ్రేడ్ రేణుక సంపూర్ణ విప్లవకారిణి.

– ఎస్.ఎ.డేవిడ్

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**కబురు న్యూస్, మంచిర్యాల బ్యూరో ఏప్రిల్ 07:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన జాడి శ్రీనివాస్ తన తండ్రి పేరిట నస్పూర్ శివారులో భూమి ఉందని, ఆయన మరణించినందున అట్టి భూమిని తన తల్లి పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన నీల సత్తవ్వ తాను ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నానని, చిరునామాలో గ్రామం పేరు పొరపాటున కవ్వాల్ గా నమోదు అయిందని, ఈ తప్పును సవరించి తనకు రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నంనూర్ చెందిన మేకల గట్టయ్య తాను గత 50 సంవత్సరాలుగా తన






సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని, ఇట్టి భూమికి తనకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం అక్కలపల్లి గ్రామానికి చెందిన చాపిడి అర్జయ్య తనకు గల భూమిని తన నలుగురు కుమార్తెలకు రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా దానంగా ఇచ్చానని, వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వారికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బహుజన్ ముక్తి పార్టీ ప్రతినిధి మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో జిల్లాలోని మందమర్రి శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయపై విచారించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. మంచిర్యాల పట్టణం రాంనగర్ ప్రాంతానికి చెందిన ఇప్పల లచ్చయ్య తన భార్యకు వైద్య సేవల నిమిత్తం చెల్లించవలసిన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు చెందిన పుల్లూరి సుధాకర్ తమ వార్డులో చేపట్టిన వరద నీటి కాలువ, మురుగ కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మురిమడుగుల ఇమ్మాన్యుయేల్ తనకు గల భూమి నిషేధిత జాబితాలో నమోదు అయిందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం హన్మంతపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల రాజేశ్వరి భర్త గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్ళి అకస్మాత్తుగా మృతి చెందాడని, జిఓ ప్రకారం పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో ఎరుకుల కులస్తులకు ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీలో చోటు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## ప్రజవాణిలో పలుమార్లు ఫిర్యాదు ఫలితం మాత్రం శూన్యం

**కబురు న్యూస్, జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 7 :** ప్రజవాణిలో ఫిర్యాదు చేస్తే అధికారులు సమస్యలు తీరుస్తారని ప్రజల నమ్మకం కానీ వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామానికి చెందిన నూకల దీవెన గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు సమస్యను తీర్చడం లేదని వాపోయారు. జగదేవపేట గ్రామానికి చెందిన వీరు మా ఇంటికి వెళ్ళే ప్రభుత్వ దారిని కబ్జా చేశారని మా ఇంటికి వెళ్లడానికి దారి లేదని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని అందుకే ప్రజావాణలో ఫిర్యాదు చేస్తే అయినా ఫలితం ఉంటుందని ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారుల ముందు రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పే అధికారులు



తరువాత పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులకు తప్పుడు నివేదికలు చూపిస్తూ సమస్యను పక్క దారి పట్టించే విదంగా వ్యవహారిస్తున్నారు. ప్రజవాణిలో కాకుండా ఇంకా ఎవరి దగ్గరుకు వెళ్ళాలి, ఎవరు మాకు న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు భాదితులు. ఒక మండల స్థాయి అధికారి మీరు సిఎం దగ్గరకు పోయిన నేను ఇక్కడ పనిచేసినన్ని రోజులు మీకు దారి ఇవ్వను, మీరు మరియు దారి కబ్జా చేసిన వారు చెప్పినట్టు విని వారు రాసినట్టు ఒప్పందం పత్రం మీద సంతకాలు చేస్తేనే మిమ్మల్ని మీ ఇంటికి వెళ్ళే దారి ఇస్తారు అని ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి మాకు తగిన న్యాయం చేయాలనీ కోరారు.

## వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి గ్రీన్ సిగ్నల్

**కబురు న్యూస్, హైదరాబాధ్ ఏప్రిల్ 7** నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 12 యూనివర్సిటీల్లో దాదాపు 2,500కు పైగా బోధన సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నియామక ప్రక్రియలో మూడు దశలను అనుసరిస్తారు. ప్రతి వర్సిటీలోనూ కమిటీ ఏర్పాటు చేసి, రోస్టర్ విధానం, రిజర్వేషన్ విధానానికి సంబంధించిన ప్రక్రియలను పూర్తి చేస్తారు.

## అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

### – వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**కబురు న్యూస్, వరంగల్ ఏప్రిల్ 7** మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత



మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మే 6 నుంచి తెలంగాణలో ఆర్టీసీ సమ్మె

**కబురు న్యూస్, హైదరాబాద్ ఏప్రిల్ 7:** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. మే 6 నుంచి ఆర్టీసీ సమ్మె ప్రారంభమవుతుందని ఆర్టీసీ జేఏసీ కీలక ప్రకటన చేసింది. ఆర్టీసీ కార్మికులపై పని భారం, అలవెన్సులను పెంచడం, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బకాయిలు, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై యాజమాన్యం




స్పందించాలని డిమాండ్ చేసింది. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించకపోతే నిరసనలను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ హెచ్చరించింది.

# వరిధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**కబురు న్యూస్, మంచిర్యాల బ్యూరో ఏప్రిల్ 07:**
ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో కలిసి యాసంగి 2024-25 వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం



కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024-25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఎ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున నీడ, త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓఆర్ఎస్, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకము చేయడానికి వినియోగించే కాంటా, బాట్లు, తేమ శాతాన్ని పరిశీలించే మాయిశ్చర్ మీటర్, ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ మైక్రో మీటర్, గన్నీ సంచులు సమకూర్చుకోవాలని, అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 25 టార్పాలిన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ధాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్, బ్యాంక్ పాస్ పుస్తకం,



ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, ఇట్టి వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ చేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన గన్నీ సంచులను సరి చూసుకొని రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు వివరాలను ప్రతి రోజు ట్యాబ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. సన్నరకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఎర్ర రంగు దారంతో, దొడ్డురకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఆకుపచ్చ రకం దారంతో కుట్టువేయాలని, సన్నరకం ధాన్యం నింపే గోనె సంచులను 'ఎస్' అని ముద్రించడంతో పాటు కొనుగోలు కేంద్రం కోడ్ వ్రాయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు నీరు నిల్వ లేని ఎత్తైన ప్రదేశాలలో వాహన రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు, కోడ్, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కౌలు రైతులు పట్టేదారుతో కలిసి సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాతనే కొనుగోలు కేంద్రాలకు రావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు ప్రక్రియకు కావలసిన తూకం యంత్రాలు, తేమ శాతం మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లను తీసుకోవాలని, వ్యవసాయ శాఖ పరిధిలో సన్నరకం, దొడ్డురకం గుర్తించి ధృవీకరణ పత్రం అందించాలని, పంట కోత సమయంలో హార్వెస్టర్ నియంత్రణ వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ద్వారా పరీక్షించబడి ధృవీకరించబడిన తూకం యంత్రాలను మాత్రమే కొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని, కొనుగోలు కేంద్రాలలో మాన్యువల్ తూకం జరుగకుండా డిజిటల్ తూకం యంత్రాల ద్వారా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐకెపి ఆధ్వర్యంలో 104 దొడ్డురకం, 90 సన్నరకం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 80 దొడ్డురకం, 39 సన్నరకం, మెప్మా ఆధ్వర్యంలో 4 దొడ్డురకం, 2 సన్నరకం కొనుగోలు కేంద్రాలతో మొత్తం 319 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సిఎంఆర్ డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, ఎపిఎంలు, సిసిలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు, పర్యవేక్షక అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడవెల్లి రేణుక (మిడ్కో)ను స్మరించుకుందాం!



ఏప్రిల్ 9 (బుధవారం) ఉదయం 11 గంటలకు గ్రామం కడవెండి, మండలం దేవరుప్పుల జిల్లా జనగామ లో, మా ఇంటి ఆవరణలో జరిగే 'సంస్మరణ' సభ కార్యక్రమానికి అందరికీ ఇదే మా ఆహ్వానం! రేణుక కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు....

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి



**కబురు న్యూస్,అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 7**
ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సంబేపల్లి మండలం యర్రగుంట్ల దగ్గర రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవీ మృతిచెందగా.. నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారిని వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా, పీలేరు నుంచి రాయచోటి కలెక్టరెట్కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## ఓర్సు ఎంకటి కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి

**కబురు న్యూస్,మందమర్రి ఏప్రిల్ 07:-**



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపతి నగర్ కు చెందిన ఓర్సు ఎంకటి కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. సోమవారం ఎంకటి స్వగృహంలో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఎంకటి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, గత 15 రోజుల క్రితం ఓర్సు ఎంకటి అకాల మరణం చెందటంతో వారి కుటుంబం జీవనం ఉపాధిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు ఆటో కార్మిక సేవా సమితి వెన్నంటి ఉంటూ, వారికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు గుడికందుల ఓదెలు, సకినాల శంకర్, హరికృష్ణ, బుద్ధ తిరుపతి, పోతుగంటి తిరుపతి, నీరేటి శ్రీశైలం, బండారి రవి, గోసిక ప్రభాకర్, సంసాని దొరబాబు, సంసాని సత్యనారాయణ, బేర వేణుగోపాల్, గోపిక భానుచందర్, బరిడ సరూప లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్ గోవిందుల శంకర్, రెడ్డి సతీష్, కోశాధికారి గోశిక ప్రభాకర్, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, దుర్గం రవి, నందిపాటి రవి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్టల రవి, ఎలగందుల శ్రీనివాస్, సాట్టు నారాయణ లు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు



**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**కబురు న్యూస్, మంచిర్యాల బ్యూరో ఏప్రిల్ 07:**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు అనే నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ గోడప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, హరీష్ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి జి సత్యం, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడినందున ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి శాతం తగ్గుతుందని, ఈ పరిస్థితి ఆందోళన స్థాయిలో ఉన్నందున మాతా




శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లి, బిడ్డ లను ఒకే యూనిట్గా తీసుకొని సేవలు అందించాలని, దేశ సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు తల్లి, బిడ్డలు అత్యవసరమని, మాతృ, నవజాత శిశువులు, 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నాణ్యమైన ప్రసూతి సంరక్షణ, స్త్రీకి సురక్షిత గర్భధారణ, ఆరోగ్యకరమైన ప్రసవం ప్రాథమిక హక్కులు అని, ఆరోగ్యంగా పుట్టిన బిడ్డ ఆరోగ్యకరమైన వారిగా, యువతగా మనకు కనిపిస్తుందని, ఒక దేశం అభివృద్ధి చెందిందని చెప్పే ప్రాతిపదిక ఆ దేశపు శిశు మరణాల రేటుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం, ఆరోగ్య కార్యకర్తలకు, వైద్యులకు శిక్షణ అందించడం, అందుబాటులో ఆరోగ్య కేంద్రాలు, నాణ్యమైన ప్రసవ పూర్వ సేవలు, గర్భిణీగా ఉన్నప్పుడు 16-22 వారాల మధ్య టిఫా స్కాన్ చేయడం ద్వారా గర్భస్థ పిండం పెరుగుదల, సమస్యలను ముందుగా గుర్తించవచ్చని, జిల్లాలో అల్ట్రాసౌండ్, రక్త, మూత్ర పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కర శాతం, హెచ్ బి, ఎజి, హెచ్ఐవి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసవం అనంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, నవజాత శిశువు సంరక్షణ కోసం




పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లి పాలు అందించడంతో పాటు బిడ్డ శరీర ఉష్ణోగ్రత కాపాడటం, బొడ్డు తాడు సంరక్షణ చర్యలు చేపడుతూ చిన్న పిల్లల వైద్య నిపుణుల ద్వారా సేవలు అందిస్తున్నామని అన్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలు తమ పునరుత్పత్తి, ఆరోగ్యం గురించి సమాచారంతో పాటు కుటుంబ నియంత్రణ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో దేశంలో తెలంగాణ, రాష్ట్రంలో మంచిర్యాల ముందు స్థానంలో ఉందని, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో తల్లి, బిడ్డ ఆరోగ్యంలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, జనని శిశు సంరక్షణ, జనని సురక్ష యోజన, ఆరోగ్యలక్ష్మి, రాష్ట్రీయ బాల స్వాస్థ, సురక్షిత మాతృత్వం కార్యక్రమాల ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, సిజేరియన్లను తగ్గించడం, నవజాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఎస్ ఎన్ సి యు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం, గర్భవతులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అనిత, ప్రసాద్, కృపాబాయి, సీతారామరాజు, మాస్మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

**– టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్**

**కబురు న్యూస్,హనుమకొండ, ఏప్రిల్ 7 :**
ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న



రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి



చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి,శాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సయ్య, జిల్లా నాయకులు భోజ శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.



## బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

కబురు సినిమా ఏప్రిల్ 07:
బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.

## హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



కబురు సినిమా ఏప్రిల్ 07:
టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

## ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్
## మరోసారి నెట్టింట ఫొటోలు చక్కర్లు



కబురు సినిమా ఏప్రిల్ 07:
గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.

## నెక్స్ట్ సినిమా కోసం శంకర్ పక్కా ప్లాన్



ఇండస్ట్రీలో టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు.. కొన్నిసార్లు అది మన మాట వింటుంది.. అప్పుడేం చేసినా చెల్లుతుంది. టైమ్ బాలేనపుడు అది చెప్పినట్లు మనం చేయాల్సి వస్తుంది. ఇన్నాళ్లూ శంకర్ మొదటిది చేసారు. ఇక ఇప్పుడు రెండోది చేయాల్సి వచ్చేలా ఉంది. ఈ మధ్య ఈయనకు టైమ్ పెద్దగా కలిసిరావట్లేదనేది కాదనలేని చేదు నిజం. సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ ఫ్లాప్ అయింది. ఈ సినిమా కంటెంట్ ఎలా ఉన్నా.. బడ్జెట్ విషయంలో మాత్రం విమర్శలు ఎదుర్కొన్నారు శంకర్. డబ్బు నీళ్లలా ఖర్చు చేసారు.. షూట్ చేసింది సినిమాలో చూపించలేదనే విమర్శలొచ్చాయి. పైగా గేమ్ ఛేంజర్ ఫుటేజ్ 5 గంటలు అంటూ ప్రమోషన్స్ సమయంలో దర్శకుడు శంకర్ చేసిన కామెంట్స్ ఆయన్ని మరింత బ్యాడ్ చేసాయి. ఓ ప్లానింగ్ అంటూ లేకుండా 5 గంటల ఫుటేజ్ తీస్తే.. నిర్మాతకు ఎంత నష్టం అనేది ఐడియా లేదా అంటూ శంకర్‌పై సెటైర్లు పేలుతున్నాయిప్పుడు. ఈ సమయంలో ఈయన నెక్స్ట్ సినిమాల విషయంలో ఆసక్తి మొదలైంది. ఇన్ని రోజులంటే శంకర్ చెప్పినంత బడ్జెట్ ఇచ్చారు నిర్మాతలు.. ఇకపై కూడా ఈయనపై నమ్మకంతో అంతే ఇస్తారా అనేది ఆసక్తికరమే. గత పదేళ్లలో శంకర్ ట్రాక్ రికార్డ్ ఏమంత గొప్పగా లేదు. ఇండియన్ 3 కూడా వచ్చేవరకు అనుమానమే. ఇలాంటి టైమ్‌లో వీరయుగ నాయగన్ వేల్పరి ప్రాజెక్ట్ ప్రకటించారు శంకర్. ఆయన ఊహకు తగ్గట్లు వేల్పరి తీయాలంటే 1000 కోట్లు కావాలి. మరి అంత బడ్జెట్.. ఇప్పుడు శంకర్‌ను నమ్మి పెడతారా..? చూడాలిక.. ఏం జరగబోతుందో..?

## ధనుష్‌పై శివకార్తికేయ పైచేయి



కబురు సినిమా ఏప్రిల్ 07:
కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలీడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది. ఇక విక్రమ్, శింబు, సూర్య, కార్తీ వంటి వాళ్ళు కూడా జయాపజయాలతో కుస్తీలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శివ కార్తికేయన్ మూవీ 'అమరన్' దీపావళి కానుకగా వచ్చి ఏకంగా రూ. 300 కోట్ల గ్రాస్‌ను వసులూ చేసింది. ఈ మూవీతో అతను ఓవర్ నైట్ బిగ్ స్టార్ గా మారిపోయాడు. ప్రస్తుతం శివ కార్తికేయన్ సుధా కొంగర దర్శకత్వంలో 'పరాశక్తి' మూవీ చేస్తున్నాడు. ఈ సినిమాకు అతను ఏకంగా రూ. 30 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. చిత్రం ఏమంటే... హాలీవుడ్ సినిమాల్లో సైతం నటించిన ధనుష్ కూడా ఇంత రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడం లేదట. ధనుష్ మొన్నటి వరకూ పది కోట్ల రూపాయలను మాత్రమే తీసుకునే వాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. హీరోగా, డైరెక్టర్‌గా ధనుష్‌కు మిశ్రమ స్పందనే లభిస్తోంది. అతని తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంతకోపమా' తెలుగులోనే కాదు తమిళంలోనూ ఆడలేదు. ధనుష్ హీరోగా నటించిన 'సార్' సినిమా మంచి విజయాన్ని సాధించింది. గత యేడాది ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్, రాయన్' చిత్రాలు విడుదలయ్యాయి. వాటికి మిశ్రమ స్పందనే లభించింది. దాంతో త్వరలో రాబోతున్న 'కుబేర' మీద ధనుష్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అలానే స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాలో ధనుష్ హీరోగానూ నటించాడు. అది అక్టోబర్ లో వస్తోంది. మరి ఈ రెండు సినిమాలు హిట్ అయ్యి ధనుష్ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి. సో... ఓవర్ ఆల్ గా చూసుకుంటే... ధనుష్ కంటే కూడా ఇవాళ విజయాలలోనూ, పారితోషికంలోనూ శివ కార్తికేయన్ దే పైచేయిగా ఉంది.

## ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక



కబురు సినిమా ఏప్రిల్ 07:
మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com